సమాజ సేవకు పాటుపడాలి

రక్తదానం చేస్తున్న యువకులతో మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి

వనపర్తి, మార్చి 29 : యువత సేవా భావంతో మెలిగి సమాజసేవకు పాటుపడాలని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం పట్టణంలోని హనుమాన్ టేకిడిలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రమేశ్‌గౌడ్ కుమారుడు, బీఆర్ఎస్ యువ నాయకుడు శ్రీకర్ జన్మదిన వేడుకల్లో మాజీ మంత్రి పాల్గొని కేక్ తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ చైర్మన్ గట్టుయాదవ్, మాజీ వైస్ చైర్మన్ వాకిటి శ్రీధర్, కౌన్సిలర్లు బండారు కృష్ణ, అశోక్, మాధవరెడ్డి, జోహెబ్, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి ఎమ్మెల్యే పరామర్శ

బూదెప్పకు టుంబసభ్యులతో మాట్లాడుతున్నఎమ్మెల్యేబ ండ్ల

గట్టు, మార్చి 29 : గట్టులో బీఆర్ఎస్ నాయకుడు మఠం బూదెయ్యస్వామి, ఆయన తల్లి మఠం ఆదెమ్మ మృతిచెందారు. బాధిత కుటుంబాన్ని స్థానిక ఎమ్మెల్యే బండ్ల కృష్ణమోహన్‌రెడ్డి శుక్రవారం పరామర్శించారు. కుటుంబ సభ్యులతో మాట్లాడి వారికి ధైర్యం చెప్పారు. కుటుంబాన్ని అన్నివిధాలా ఆదుకుంటానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఎంపీపీ విజయ్‌కుమార్, కేటీదొడ్డి జెడ్పీటీసీ రాజశేఖర్, నాయకులు రామకృష్ణారెడ్డి, బజారి, రామునాయుడు, భీంరెడ్డి, వెంకటేశ్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

బాధితురాలినిప రామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే అల వెంకటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట, మార్చి 29 : పట్టణానికి చెందిన బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు బీమా ప్రసన్నలక్ష్మి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బాధితురాలిని శుక్రవారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, శ్రీను, నాగన్నసాగర్, పద్మ, నరేందర్‌రెడ్డి, తిరుపతయ్య, సంధ్య, పెంటన్నయాదవ్, వెంకటేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

బాధితురాలికి మాజీ ఎమ్మెల్యే పరామర్శ

బాధితురాలినిప రామర్శిస్తున్న మాజీ ఎమ్మెల్యే అల వెంకటేశ్వర్‌రెడ్డి

కొత్తకోట, మార్చి 29 : పట్టణానికి చెందిన బీఆర్ఎస్ మహిళా అధ్యక్షురాలు బీమా ప్రసన్నలక్ష్మి ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడ్డారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డి బాధితురాలిని శుక్రవారం పరామర్శించారు. పరామర్శించిన వారిలో జెడ్పీ వైస్ చైర్మన్ వామన్‌గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మాజీ జెడ్పీటీసీ విశ్వేశ్వర్, శ్రీను, నాగన్నసాగర్, పద్మ, నరేందర్‌రెడ్డి, తిరుపతయ్య, సంధ్య, పెంటన్నయాదవ్, వెంకటేశ్వర్‌రెడ్డి ఉన్నారు.

మతిస్థిమితం లేని మహిళ కుటుంబం చెంతకు..

మతిస్థిమితం లేని మహిళకు అశ్రయం కల్పించిన వారిని సన్మానిస్తున్న పోలీసులు

వనపర్తి, మార్చి 29 : మండలంలోని మర్రికుంటలో మతిస్థిమితం లేకుండా తిరుగుతున్న మహిళకు ఓ హోటల్ యజమాని ఆశ్రయం కల్పించి విషయాన్ని రూరల్ ఎస్సై జలంధర్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మహిళతో ఉన్న ఆధార్ కార్డు ఆధారంగా వివరాలు తెలుసుకొన్నారు. రంగారెడ్డి జిల్లా షాబాద్ మండల కేంద్రానికి చెందిన విజయగా గుర్తించి ఆమె కుటుంబ సభ్యుల చెంతకు చేర్చారు.

మహిళను చేరదీసిన వనపర్తికి చెందిన రాఘవేంద్ర, బాలరాజులను పోలీసులు సన్మానించి అభినందించారు.

గడ్డివాము దగ్ధం: రూ.70వేలకు పైగా నష్టం

కాలిపోయిన గడ్డివాములు

రాజోళి, మార్చి 29: ప్రమాదవశాత్తు గడ్డివాము దగ్ధమైన ఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకున్నది. స్థానికులు కథనం ప్రకారం న్యూరాజోళిలో నివసిస్తున్న పేతూరుకు చెందిన 10బండ్ల జొన్న సొప్పవాము, 6బండ్ల వరిగడ్డి వాములు ప్రమాదవశాత్తు దగ్గమయ్యాయి. ఎండకాలం కావడంతో కుటుంబ సభ్యులు మధ్యాహ్నం ఇండ్లలో ఉండగా మంటలు ఒక్కసారిగా చెలరేగడంతో గుర్తించిన స్థానికులు మంటలను అదుపులోకి తేచ్చే ప్రయత్నం చేసినా ఫలితం లేకపోయింది. రూ.70వేల నష్టం జరిగినట్లు బాధితుడు పేర్కొన్నాడు. బాధిత రైతును ప్రభుత్వం తరపున ఆదుకోవాలని స్థానికులు కోరారు.

పశువులకు గాలికుంటు నివారణ టీకాలు

కేశవరంలో పశువులకు టీకాలు వేస్తున్న దృశ్యం

అయిజ రూరల్, మార్చి 29 : మండలంలోని కేశవరం గ్రామంలో శుక్రవారం మండల పశువైద్యాధికారిణి స్వరూపారాణి ఆధ్వర్యంలో పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేశారు. మొత్తం 35మందికి చెందిన 84పశువులకు గాలికుంటు నివారణ టీకాలు వేసినట్లు స్వరూపారాణి తెలిపారు.

మిగిలింది రెండు రోజులే..

- పన్ను వసూలుకు ముగుస్తున్న గడువు
- ఇప్పటి వరకు రూ.3.58కోట్లు వసూలు
- రూ.1.72 కోట్లు పెండింగ్
- ప్రత్యేక డ్రైవ్ చేపట్టిన మున్సిపల్ అధికారులు

గద్వాల మున్సిపల్ కార్యాలయం

గద్వాల టౌన్, మార్చి 29 : మున్సిపాలిటీ పన్ను వసూలుకు మరో రెండు రోజులే మిగిలి ఉంది. నిర్దేశించిన లక్ష్యాన్ని చేరేందుకు అధికారులు ప్రయత్నాలు ముమ్మరం చేశారు. గడువు ముగిసేనాటికి లక్ష్యాన్ని చేరుకుంటామన్నధీమా వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటి వరకు రూ.3కోట్ల 58లక్షలు వసూలు చేసిన అధికారులు మిగతా రూ.కోటీ 72లక్షలు మరో రెండు రోజుల్లో వసూలు చేయాల్సి ఉంది.

రూ.3. 58కోట్లు వసూలు..

మున్సిపాలిటీ పరిధిలో 15,340 నివాస గృహాలు ఉన్నాయి. పన్నుల రూపంలో మున్సిపాలిటీకి ప్రతి ఆర్థిక సంవత్సరం రూ.5కోట్ల 30లక్షలు రావాల్సి ఉన్నది. ఈ ఆర్థిక సంవత్సరం ఇప్పటి వరకు రూ.3కోట్ల 58లక్షలు వసూలు అయ్యాయి. ఇంకా రూ.కోటీ 72లక్షలు వసూలు కావాల్సి ఉంది. శుక్రవారం ఒక్క రోజే రూ.4లక్షలు వసూలు కావడం విశేషం. దీంతో గద్వాల మున్సిపాలిటీ 60శాతం పన్ను వసూలు చేసినట్లు అధికారులు తెలిపారు.

ప్రత్యేక డ్రైవ్ నిర్వహిస్తున్నాం..

వందశాతం పన్ను వసూలు చేయాలని ప్రభుత్వం స్పష్టమైన ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు లక్ష్యాన్ని చేరేందుకు చర్యలు తీసుకుంటున్నాం. 90శాతం పన్ను రాయితీని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలి.మార్చి మొదటి వారం నుంచే ప్రత్యేక వాహనాలు, బ్యానర్ల ద్వారా ప్రచారాలు నిర్వహించి ప్రజలకు అవగాహన కల్పించాం. మిగిలిన రెండు రోజుల్లో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించి లక్ష్యాన్ని పూర్తిచేస్తాం. ఆదివారం కార్యాలయంలో ప్రత్యేక కౌంటర్లు ఏర్పాటు చేస్తాం.

– శంకర్‌సింగ్, మున్సిపల్ కమిషనర్, జోగుళాంబ గద్వాల

కంప్యూటర్ పరిజ్ఞానం అవసరం

ఖిల్లాఘణపురం, మార్చి 29 : ప్రస్తుతకాలంలో విద్యార్థులకు కంప్యూటర్ పరిజ్ఞానం ఎంతో అవసరమని ఎస్సై శ్రీహరి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీజ కంప్యూటర్ కోచింగ్ సెంటర్‌ను ఆయన ప్రారంభించారు.

కేకే, కడియం
చరిత్రహీనులుగా మిగిలిపోతారు

- దమ్ముంటే పదవులకు రాజీనామా చేయాలి
- బీఆర్ఎస్ మండల నాయకుడు డీకే జనార్దన్

నర్వ, మార్చి29; బీఆర్ఎస్ పార్టీని వదిలివెళ్లిన కె.కేశవరావు, మాజీ మంత్రి కడియం శ్రీహరి చరిత్రహీనులుగా మిగిలిపోతారని తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ మండల నాయకుడు డీకే జనార్దన్ అన్నారు. గురువారం ఆయన నర్వలో విలేకరులతో మాట్లాడారు. కేసీఆర్ ప్రభుత్వ హయాంలో అధికారం అనుభవించిన నాయకులు, నేడు పార్టీకి అండగా నిలవాల్సిన సమయంలో మరో పార్టీలో చేరి, రాజకీయ రంగులు మార్చడం తగదని, చిత్తశుద్ధి ఉంటే పదవులకు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ పార్టీ పార్లమెంట్‌లో అత్యధిక సీట్లు వచ్చే విధంగా ప్రతి ఒక్క కార్యకర్త సైనికుడిలా పని చేయాలని విజ్ఞప్తి చేశారు.

అంగన్‌వాడీ కేంద్రంలో
ఈసీసీఈ డే వేడుకలు

ఊట్కూర్, మార్చి 29 : గర్భిణులు, బాలింతలు, కిశోర బాలిక లు పోషక విలువలు కలిగిన ఆహార పదార్థాలను క్రమం తప్పకుం డా తీసుకోవాలని అంగన్‌వాడీ టీచర్లు రాజేశ్వరమ్మ, రామేశ్వరమ్మ అన్నారు. శుక్రవారం మండలంలోని మల్లేపల్లి అంగన్‌వాడీ కేంద్రం లో ఎర్లీ చైల్డ్‌హుడ్ కేర్ అండ్ ఎడ్యుకేషన్ డే ఘనంగా నిర్వహించా రు. అంగన్‌వాడీ చిన్నారులు ప్రీ స్కూల్ ఆక్టివిటీస్‌తో అలరించారు. కార్యక్రమంలో భాగంగా పలువురు చిన్నారులు చీరలు ధరించి ఐసీడీఎస్ పీడీ, సీడీపీవో, సూపర్‌వైజర్, టీచర్లుగా వ్యవహరించి ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో చిన్నారుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రజక సంఘం ఆధ్వర్యంలో హెల్త్‌క్యాంప్

మహబూబ్‌నగర్‌అర్బన్, మార్చి 29 : జిల్లా కేంద్రంలోని న్యూగంజ్‌లో రజక సంఘం, యువజన సంఘం ఆధ్వర్యంలో ఏప్రిల్ 7న హెల్త్‌క్యాంప్ నిర్వహించనున్నట్లు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ రుద్రారం సత్యం, నాగన్న, రాజు, శివన్న తెలిపారు. కార్యక్రమంలో చికిత్సతో పాటు ఉచితంగా మందులు పంపిణీ చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని నిరుపేద కుటుంబాలు, వ్యాధిగ్రస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

సేంద్రియ సాగుపై మొగ్గు చూపాలి

- బీకేఎస్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా

నారాయణపేట టౌన్, మార్చి 29 : రైతులు సేంద్రియ వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని బీకేఎస్ రాష్ట్ర జోనల్ కార్యదర్శి వెంకోబా అన్నారు. శుక్రవారం ఊట్కూర్ మండలం పగిడిమారిలో బీకేఎస్ ఆధ్వర్యం లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రైతాంగ సమస్యల పరిష్కారానికి రైతులంతా సంఘటితమై పోరాటం చేయాలన్నారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు తెలుసుకొని వాటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లేందుకు కృషి చేయాలన్నారు. అనంతరం బీకేఎస్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా నాగార్జున, కార్యదర్శిగా రఘునందన్, ఉపాధ్యక్షులుగా అరుణ్, రాజేశ్వర్‌రెడ్డి, సహాయ కార్యదర్శిగా శ్రీనివాసులు, భగవంతు, కోశాధికారిగా అశోక్, సభ్యులుగా ఎల్లప్ప, బీరప్ప, రమేశ్ తదితరులను ఎన్నుకున్నారు. కార్యక్రమంలో బీకేఎస్ జిల్లా సహాయ కార్యదర్శి ప్రభుమిస్కిన్ పాల్గొన్నారు.

సీఆర్‌పీఎఫ్ జవాన్
అంత్యక్రియలు పూర్తి

హన్వాడ, మార్చి 29 : మండలంలోని వేపూర్ గ్రామానికి చెందిన విష్ణు (28) సీఆర్‌పీఎఫ్ జవాన్‌గా కోల్‌కతాలో విధులు నిర్వహిస్తుండగా గన్ మిస్‌ఫైర్ అయి అతని శరీరంలోకి బుల్లెట్ దూసుకెళ్లడంతో అక్కడికక్కడే మృతి చెందాడు. దీంతో శుక్రవారం కోల్‌కతా నుంచి మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించారు. వారి ఇంటి నుంచి సొంతపొలం వరకు జై భారత్ నినాదాలతో అంతిమ యాత్ర నిర్వహించారు. గ్రామస్తులు, అధికారులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. మృతదేహానికి మండలంలోని మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ పార్టీల నాయకులు, కార్యకర్తలు నివాళులర్పించారు. ఇంటికి పెద్దకుమారుడి కోల్పోవడంతో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగారు.

రైతులకు రుణాలు అందజేస్తాం

మూసాపేట(అడ్డాకుల), మార్చి 29 : రైతులకు రుణాలు అందజేస్తామని సింగిల్‌విండో వైర్మన్ మద్దూరి జితేందర్‌రెడ్డి అన్నారు. అ డ్డాకుల ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనంలో శుక్రవారం మహాజన సభ నిర్వహించారు. ఈ సమావేశానికి ఆయా గ్రా మాల డైరెక్టర్లు హాజరై వరి కొనుగోలు కేంద్రాల ఏర్పాటుపై చర్చించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏప్రిల్ 1వ తేదీ నుంచి వరి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. రైతులు సకాలంలో రుణాలను రెన్యూవల్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ శెట్టి నాయక్, డైరెక్టర్లు కావలి కృష్ణయ్య, రాజు, రాజవర్ధన్‌రెడ్డి, చంద్రశేఖర్, భాస్కర్, మణెమ్మ, బుచ్చన్నగౌడ్ పాల్గొన్నారు.

ఆస్తిపన్ను వసూలు ముమ్మరం

- 1.59 కోట్లకు గానూ, రూ. 1.35 కోట్ల వసూలు
- రేపు ఆఖరు గడువు

అయిజ, మార్చి 29 : మున్సిపాలిటీలో ఆస్తిపన్ను వసూలును ముమ్మరం చేశారు. మున్సిపల్ కమిషనర్ సత్యబాబు పర్యవేక్షణలో రెవెన్యూ, బిల్ కలెక్టర్లు ఆస్తిపన్ను వసూళ్లు చేస్తున్నారు. ఆస్తిపన్ను విధిగా చెల్లించాలని ప్రజలకు సూచిస్తున్నారు. పట్టణంలో వ్యాపార, వాణిజ్య, ఇండ్లకు చేరుకుని పన్నులు వసూలు చేస్తున్నారు. మున్సిపాలిటీలో 7,874 నివాస గృహలు, వ్యాపార, ప్రభుత్వ భవన సముదాయాలు ఉండగా, రూ. 1.59 కోట్లు వసూలు చేయాల్సి ఉండగా, ప్రస్తుతం రూ. 1.35కోట్ల ఆస్తిపన్ను వసూలు చేసినట్లు కమిషనర్ తెలిపారు. మొత్తం 85శాతం పన్ను వసూలు చేసినట్లు ఆయన పేర్కొన్నారు. ప్రజలు ఆస్తిపన్ను చెల్లించేందుకు ఆదివారం ఆఖరి గడువు కావడంతో అందరూ పన్నులు చెల్లించి పట్టణాభివృద్ధికి సహకరించాలని కమిషనర్ సత్యబాబు కోరారు.

మున్సిపాలిటీలో ఆస్తిపన్నువసూ లు చేస్తున్నకమి షనర్‌స త్యబాబు

భూతగాదాల్లో ఇద్దరిపై కేసు నమోదు

పొలాన్నిప రిశీలిస్తున్న ఎస్సై మంజునాథ్‌రెడ్డి

కొత్తకోట, మార్చి 29 : పొలం తక్కువగా ఉందంటూ మరొకరి పొలంలో చెట్లను జేసీబీ సాయంతో పడగొట్టిన వ్యక్తులపై కొత్తకోట పోలీసులు కేసు నమోదు చేశారు. ఎస్సై మంజునాథ్‌రెడ్డి కథనం ప్రకారం.. మండలంలోని కనిమెట్టకు చెందిన పేరి కోటేశ్వర్‌రెడ్డికి సర్వేనెంబర్ 126/అ2లో 38గుంటల భూమి ఉంది. కొంత భూమిలో మామిడి చెట్లు, మరి కొంత వరి పంట వేశాడు. అదే సర్వేనెంబర్‌లో బీమా కాల్వ పైభాగాన దొడ్ల రాంచంద్రయ్య, అతడి అన్నదమ్ములకు వ్యవసాయ పొలం ఉంది. పొలం తక్కువగా ఉందంటూ కోటేశ్వర్‌రెడ్డితో తరచూ గొడవ పడేవారు. ఈనెల 28న దొడ్ల రాంచంద్రయ్య, అతడి తమ్ముడు దొడ్ల రాములు పొలం వద్ద ఎవరూ లేని సమయంలో గెట్టుకు ఉన్న చెట్లను తొలగించడంతోపాటు పొలాన్ని చదును చేశారు. విషయం తెలుసుకున్న కోటేశ్వర్‌రెడ్డి పొలం వద్దకు వెళ్లి చెట్లు ఎందుకు తొలగించారని నిలదీశాడు. ఈ మేరకు పోలీసులకు ఫిర్యాదు చేశాడు. ఈ మేరకు శుక్రవారం ఎస్సై పోలీసు సిబ్బందితో పొలాన్ని పరిశీలించి విచారణ చేసి ఇద్దరిపై కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

రైతుల శ్రేయస్సే లక్ష్యం

మాట్లాడుతున్న సింగిల్‌విండో చైర్మన్ వాసుదేవారెడ్డి

కొత్తకోట, మార్చి 29 : రైతుల శ్రేయస్సే లక్ష్యమని రామకృష్ణాపురం సింగిల్ విండో చైర్మన్ వాసుదేవారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని నాటవెల్లి పెద్ద తండా సింగిల్ విండో మహాజన సభను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు కావాల్సిన పంట రుణాలు, ఎరువులు, సబ్సిడీ విత్తనాలు, ధాన్యం కొనుగోలుతోపాటు సొసైటీలో ఇతర సేవలను అందిస్తున్నామని తెలిపారు. చిన్న, సన్నకారు రైతులు తీసుకున్న రుణాలను సకాలంలో చెల్లించి సింగిల్ విండో అభివృద్ధికి తోడ్పడాలన్నారు. సమావేశంలో సొసైటీ డైరెక్టర్లు, ఎంపీటీసీలు లక్ష్మి, లక్ష్మణ్‌నాయక్, దేవి, యుగేందర్‌రెడ్డి, గోవిందునాయుడు పాల్గొన్నారు.

కంటి వైద్యశిబిరం విజయవంతం

కంటి పరీక్షల కోసం వచ్చిన వారితో దరఖాస్తులు తీసుకుంటున్న వైద్య సిబ్బంది

గోపాల్‌పేట, మార్చి 29 : శంకర ఐ ఫౌండేషన్ ఇండియా, శ్రీకంచి కామకోటి మెడికల్ ట్రస్ట్, శంకర కంటి దవాఖాన హైదరాబాద్ ఆధ్వర్యంలో శుక్రవారం ఏదుల మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఆవరణలో ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. 125 మందికి కంటి పరీక్షలు చేసి, అవసరమైన వారికి మందులు అందజేశారు. 66 మందికి కంటి ఆపరేషన్ అవసరముండగా, వారిని హైదరాబాద్‌లోని నానక్‌గూడ శంకర కంటి దవాఖానకు తరలించి ఆపరేషన్ చేసి కంటి అద్దాలు అందజేయనున్నట్లు నిర్వాహకుడు రాముయాదవ్ తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, గ్రామస్తులు రాంచంద్రారెడ్డి, గోపాల్ యాదవ్, కురుమూర్తి తదితరులు పాల్గొన్నారు.

న్యూట్రిషన్ కిట్ల పంపిణీ

గోపాల్‌పేట, మార్చి 29 : రేవల్లి మండల కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో శుక్రవారం డాక్టర్ రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో వైద్య సిబ్బంది 55 మంది గర్భిణులకు న్యూట్రిషన్ కిట్లను పంపిణీ చేశారు. కార్యక్రమంలో డాక్టర్ నగేశ్, సిబ్బంది మంగమ్మ, చంద్రకళ, కిశోర్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కిట్లనుఅం దజేస్తున్న వైద్య సిబ్బంది

'ఉపాధి' కూలి పెంచాలి

సమావేశంలో మాట్లాడుతున్నసీ ఐటీయూ మండల కార్యదర్శి

ఉండవెల్లి మార్చి 29 : ఉపాధిహామీ కూలీలకు ఎలాంటి కోలతలు లేకుండా రోజుకు రూ.600 కూలి చెల్లించే విధంగా ప్రభుత్వం చొరవ చూపాలని సీఐటీయూ మండల కార్యదర్శి వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. మండల కేంద్రంలోని సీఐటీయూ కార్యాలయంలో ఉపాధిహామీ కూలీల కనీస సౌకర్యాల కల్పనపై విలేకరుల సమావేశాన్ని శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉపాధిహామీ పనులు వద్ద కూలీల సౌకర్యార్థం టెంట్లు, తాగునీరు, పని చేసే పరికరాలు, ప్రథమ చికిత్స క్విట్లు అందుబాటులో అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు.

అంబులెన్స్ ఢీకొని వ్యక్తికి గాయాలు

మల్దకల్, మార్చి 29 : మండల కేంద్రంలోని విద్యుత్ సబ్‌స్టేషన్ వద్ద గురువారం రాత్రి 108 వాహనం ఢీకొని కుర్వ గోవర్ధన్‌కు తీవ్రగాయాలైన ఘటన చోటుచేసుకున్నది. గ్రామస్తుల కథనం ప్రకారం.. మండల కేంద్రంలోని అయిజ వెళ్లే దారిలోని విద్యుత్ సబ్‌స్టేషన్ సమీపంలో రోడ్డు పక్కన వెళ్తున్న గోవర్ధన్‌ను 108 అంబులెన్స్ వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే గద్వాల ప్రభుత్వ దవాఖానకు చికిత్స కోసం తరలించారు. పోలీసులు 108 వాహనాన్ని పోలీస్‌స్టేషన్‌కు తరలించి డ్రైవర్‌పై కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

బైక్ దొంగను
పట్టుకున్న స్థానికులు

వడ్డేపల్లి, మార్చి 29 : చోరీ చేసిన బైక్‌ను అమ్మడానికి వచ్చిన యువకుడిని స్థానికులు పట్టుకొని పోలీసులకు అప్పగించిన ఘటన మండల కేంద్రంలో శుక్రవారం చోటు చేసుకున్నది. స్థానికుల కథనం ప్రకారం రాయిచూర్ జిల్లా ఐజపురానికి చెందిన వీరేశ్ అయిజ నుంచి బైక్‌ను దొంగలించి శాంతినగర్‌లోని ఎన్టీఆర్ సర్కిల్‌లో ఉన్న బైక్‌పాయింట్ వద్దకు అమ్మడానికి వచ్చాడు. రూ.10వేలకు బైక్ అమ్ముతానని చెప్పగా మెకానిక్ బండి ధ్రువీకరణ పత్రాలు చూపించాలని అడగడం తో అతను తడపడ్డాడు. అతనిపై అనుమానం వచ్చిన మెకానిక్ పోలీసులకు సమాచారం ఇవ్వగా పోలీసులు అతని పట్టుకొని స్టేషన్ తరలించారు. ఈవిషయం సోషల్ మీడియాలో హల్‌చల్ కాగా ఎస్సై సంతోష్‌ను వివరణ కోరగా కేసును పరిశీలిస్తున్నామని పూర్తి వివరాలు వెల్లడిస్తామన్నారు.

మద్యం పట్టివేత

ఉండవెల్లి మార్చి 29 : అక్రమంగా మద్యం విక్రయిస్తున్న మహిళపై కేసు నమోదు చేసిన ఘటన శుక్రవారం చోటు చేసుకున్నది. ఎస్సై శ్రీనివాస్ కథనం ప్రకారం ఉండవెల్లి గ్రామం వీఆర్ కాలనీకి చెందిన ఈడిగ శంకరమ్మ బెల్ట్‌షాపు నిర్వహిస్తూ మద్యం విక్రయిస్తున్నారని సమాచారం మేరకు పోలీస్ సిబ్బందితో కలిసి తనిఖీలు చేయగా 7బీరులు, 84క్వార్టర్లు, 16ఐబీ 90ఎంఎల్‌లు మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. అక్రమంగా మద్యం విక్రయిస్తున్న శంకరమ్మపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై పేర్కొన్నారు.

కొంకలలో ..

వడ్డేపల్లి, మార్చి 29: మండలంలోని కొంకల గ్రామంలో గురువారం రాత్రి ఒక హోటల్‌లో శాంతినగర్ పోలీసులు తనిఖీలు చేశారు. అనుమతులు లేకుండా విక్రయిస్తున్న 8.45లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఎస్సై సంతోషిను వివరణ కోరగా పూర్తిస్థాయి విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని తెలిపారు.

నిరుద్యోగులకు
స్టడీ మెటీరియల్ పంపిణీ

వనపర్తి టౌన్, మార్చి 29 : ఈనెల 31న డీఎస్సీకి సన్నద్ధమవుతున్న నిరుద్యోగ యువతీ యువకులకు ఉచిత స్టడీ మెటీరియల్‌ను సాయమ్మ-బుచ్చన్న చారిట బుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అందజేయనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని జంగిడిపురంలో వాగ్దేవి జూనియర్ కళాశాలలో ఉచిత స్టడీ మెటిరియల్‌ను 2వేల మందికి అందజేస్తామని, గతంలో ఎస్సై, కానిస్టేబుల్, గ్రూపు1 నిరుద్యోగులకు 3వేల స్టడీ మెటిరియల్స్‌ను అందజేశామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ట్రస్ట్ చైర్ పర్సన్ పద్మా రాణి తెలిపారు.

అర్చక సంఘం రాష్ట్ర
కార్యదర్శిగా లక్ష్మీకాంతాచార్యులు

పీవీ లక్ష్మీకాంతాచార్యులు

పెబ్బేరు, మార్చి 29 : రాష్ట్ర ధూప దీప నైవేద్య అర్చక సంఘం సహాయ కార్యదర్శిగా పెబ్బేరుకు చెందిన పీవీ లక్ష్మీకాంతాచార్యులు నియమితులయ్యారు. ఇటీవల ఏర్పడిన నూతన కార్యవర్గంలో జిల్లా సంఘం అధ్యక్షుడిగా పనిచేస్తున్న ఆయనకు చోటుదక్కింది. ఈ సందర్భంగా లక్ష్మీకాంతాచార్యులు మాట్లాడుతూ అర్చకుల సమస్యలు ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.

నూతన కార్యవర్గానికి సన్మానం

వనపర్తి టౌన్, మార్చి 29 : జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్ష, నూతన కార్యవర్గాన్ని ఆదివారం టీడీపీ నాయకులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా నూతన అధ్యక్షుడు మోహన్‌కుమార్‌యాదవ్, ప్రధాన కార్యదర్శి బాలనాగయ్యతోపాటు ఇతర కార్యవర్గ సభ్యులను సన్మానించారు. అంతకుముందు తెలుగుదేశం పార్టీ 42వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ వెంకటయ్యాయాదవ్, టీడీపీ నాయకులు బి.రాములు, బలరాం, దస్తగిరి, బాలరాజు, శంకర్ తదితరులు ఉన్నారు.